

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

శుక్రవారం,10 అక్టోబర్ 2025

8 పేజీలు


## ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా అభిషేక్ గౌడ్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం గురువారం సాయంత్రం 31 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఆ బదిలీలలో భాగంగా ఇటీవల కాలం వరకు జేసీగా బాధ్యతలు నిర్వహించి బదిలీ అయిన ధాత్రి రెడ్డి స్థానంలో నూతనంగా నిర్వహించి బదిలీ అయిన ధాత్రి రెడ్డి స్థానంలో అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న 2020 బ్యాచ్‌కు చెందిన అభిషేక్ గౌడ్, ఎంజెని ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది.

# కొల్లేరుకు మోక్షం లేదా ?

- పదేళ్లుగా ఒక్క అడుగు ముందుకు పడలేదు
- పర్యాటకం పడకేసింది - స్థానిక ఉపాధి గాలి కొదిలేశారు
- రెగ్యులేటర్‌ల జాడేది - సమీక్షలతో అంతా తుస్సు





**ఏలూరు,సూర్యప్రతినిధి :** ప్రసిద్ధిగాంచిన కొల్లేరు సరస్సు సమస్యకు మోక్షంఎప్పుడు? సరస్సునే నమ్ము కున్న వేలకుటుంబాలల్లో వెలుగులు నింపేదెప్పుడు? మిగులు భూములు పంపిణీ, కాంటూరు కుదింపు జరిగేనా ఇప్పుడు అందరిలోను ఇదే పశ్న.వాస్తవానికి కొల్లేరు ఆపరేషన్‌తదుపరికొల్లేరు లంకల్లో నివసిస్తున్న వారికీ న్యాయం చేస్తామంటూ ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయ పార్టీల ప్రత్యేకప్రేమ కురిపించడం, ఎన్నికలు తరువాత మరచి పోవడం చాన్నాళ్ళుగా సాగుతోంది. కొల్లేరు ఆపరేషన్ ముగిసి 20 ఏళ్ళు కావస్తుంది.అభయారణ్యంపరిరక్షణ, కొల్లేరు సంరక్షణ పేరిట అన్ని చర్యలు తీసుకొన్నా

- తరువాయి 2లో..

### జీఎస్టీ సంస్కరణలతో

# ప్రజలకు భారీ ఊరట

- ప్రతీ కుటుంబానికి సుమారు రూ.10వేలు ఆదా
- రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పార్థసారధి





**ఆగిరపల్లి,మేజర్‌న్యూస్ :** సూపర్ జీ ఎస్టీ - సూపర్ సేవింగ్స్ జీఎస్టీ తగ్గింపు ద్వారా సామాన్యులకు మరింత డబ్బు ఆదా అవుతుందని మంత్రి వర్యులు అన్నారు.జీఎస్టీతగ్గింపు తద్వారా ప్రజలకు ఏ విధంగా అదా చేకూరుతుందో తెలియజేయడానికి మొదటిగా ఆగిరపల్లి నగర వీధుల్లో ర్యాలీ నిర్వహించి వ్యాపార స్తులతో ముఖాముఖి మాట్లాడి ఆవహన కల్పించిన మంత్రి. జీఎస్టీ (వస్తు సేవల పన్ను) తగ్గింపు సంస్కరణల ద్వారా వినియోగదారులకు మరింత మేలు చేకూరుతుందని రాష్ట్ర మంత్రికొలుసు పార్థ సారధి పేర్కొన్నారు. అనంతరం ఆగిరపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీని కేవలం రెండు స్లాబులకే (5శాతం18శాతం) పరిమితం చేయడం ద్వారా వినియోగదారులకు భారీ ఉపశమనం లభిస్తుందని తెలిపారు.సూపర్ జిఎస్టి- సూపర్ సేవింగ్స్అవగాహన కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ రంగంలో చేకూరిన ప్రయోజనాలపై అవగాహన కలిగించేందుకు పెద్ద ఎత్తున గతంలో ట్రాక్టర్ల ర్యాలీని, ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామన్నారు. గత నెల సెప్టెంబరు 22 నుండి కొత్త జీఎస్టీ స్లాబులు అమల్లోకి వచ్చాయని, జీఎస్టీ తగ్గింపు ద్వారా వినియోగదారులకు చేకూరుతున్న ప్రయోజనాలను తెలియచెప్పేందుకు దసరా నుండి దీపావళి వరకు జీఎస్టీ ప్రచారాన్ని దేశవ్యాప్తంగా నెల రోజులు చేపట్టడం జరుగుతుందన్నారు.జీఎస్టీ తగ్గింపు ప్రయో జనాలుప్రజలకుపూర్తిగాఅందాలంటే,వ్యాపార వర్గాలు తప్పనిసరిగా సహకరించాలని మంత్రి కోరారు. వర్తకులందరూ తగ్గింపు జీఎస్టీ వివరాలను విధిగా తమ వాణిజ్య కేంద్రాల ముందు ఫ్లెక్స్ ప్రదర్శన చేసి వినియోగదారులకు

- తరువాయి 2లో..

## డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కు స్వాగతం పలికిన విప్ నాయకర్



**కాకినాడ/నరసాపురం,మేజర్‌న్యూస్ :** ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారులతో మాటామంతి కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం కాకినాడ చేరుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు విప్ బొమ్మిడి నాయకర్ స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ,శాసన సభ్యులు, తదితరులు డిప్యూటీ సిఎంకి స్వాగతం పలికారు.

### ఎఎంసి ద్వారా

# ఆదాయం వచ్చేలా కార్యచరణ

- డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజు





**ఉండి,మేజర్‌న్యూస్ :** ఉండి వ్యవసాయ మార్కెట్ కమిటీ తొలి సమావేశం మార్కెట్ కమిటీ చైర్మన్ కలిదిండి రామకృష్ణంరాజు అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ డిప్యూటీ స్పీకర్ ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజుకు బోర్డు సభ్యులు పుష్పగుచ్చాలు అందిచ్చి శాల్వాతో సన్మానం చేసి ఘన స్వాగతం పలికారు ఈసందర్భంగా రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ నిరూపియోగంగా శిథిలావస్థకు చేరిన రేకుల షెడ్డులను రీమోడల్ చేసి వివాహాది శుభ కార్యక్రమాలకు ఉపయోగపడేలా మినీ కళ్యాణ మండపాలను నిర్మించి మార్కెట్ యార్డ్ ఆదాయాన్ని పెంచడానికి ఆలోచన చేస్తున్నామని తెలిపారు. అంచనాలు వేసినతర్వాత రెండో సమా వేశంలో తీర్మానం చేయడం జరుగుతుందని అన్నారు.రైతులుధాన్యం ఆరబెట్టుకోవడానికి నిర్మించి ఉన్న ధాన్యం కల్లాలను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మార్కెట్ యార్డ్ పరిసర ప్రాంతాలను బాగు చేసి చెత్తాచెదాలను తొలగించి పరిశుభ్రంగా ఉంచేందుకు తగు చర్యలు చేపట్టడం జరిగిందని రఘురామ కృష్ణంరాజు అన్నారు. ఈ సమావేశంలో పాలకోడేరు రూరల్ బ్యాంక్

- తరువాయి 2లో..

### దివ్యాంగుల డాన్స్ షోకు ఎమ్మెల్యే బాలరాజు

# ఆర్థిక సహాయం

- దివ్యాంగులలో ఆత్మస్థైర్యం, ప్రతిభకు గుర్తింపు రావాలి





# కొల్లేరుకు మోక్షం లేదా?

**మొదటిపేజి తరువాయి**

ఇప్పటి వరకు ఏదొక వివాదాం కొల్లేరు ను వెంటదాటతూనే ఉంది.అభయారణ్యం సంరక్షణకు అటవీశాఖకు స్థానికులకుఅపుడప్పుడు వివదాలు చోటు చేసుకుంటున్నాయి. దీనికి తోడు అత్యున్నత నాయస్థానం సైతం కొల్లేరుకు సంభందించి సీరియస్‌గా ఉంది.కొల్లేరు వాస్తవపరిస్థితిలు తమకు సమర్పించాలిసిందిగా కొన్నాళ్ళు క్రితమే రాష్ట్రప్రభుత్వన్ని ఆదేశించింది .కాంటూరు సమస్య ఒక కొలిక్కి వస్తుందని ఎదురు చూస్తున్న వారికీ ఈ ఆదేశాలు ఊరట నిచ్చాయి.

**అనేక బృందాలు పర్యటన** –కొల్లేరు సమస్య పై గత దశాబ్ద కాలంలోఅనేక అధికార బృందాలు పర్యటించాయి. సుప్రీం సాధికార కమిటీ తో పాటు కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ కమిటీ లు వీటిలో ఉన్నాయి. ప్రతి సారి కొల్లేరు లంక వాసులు తమకు న్యాయం చేయాలని ప్రతి కమిటీ ఎదుట వేడుకున్నారు.వై. యస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం లో కొల్లేరు పరిధి లోని 22 వేలు ఎకరాలు పేదలకు మిగులు భూమి పంచాలనే వాదన ఆరంభమైంది. అప్పటి నుంచి జిరాయితీ భూములు విషయం అనేక మార్లు ప్రస్తావన కు వచ్చింది. ఈమధ్య కాలంలో కొల్లేరు వాసులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పై దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్, ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజులు ఏడాది కాలం గా ప్రభుత్వ వేదికలపై గళం వినిపిస్తూనే ఉన్నారు. ఏలూరు రూరల్, భీమడోలు, దెందులూరు, పెదపాడు, ఆకివీడు, నిడమర్రు, ఉంగుటూరు, కైకలూరు, మండవల్లి మండలాలు కొల్లేరు పరిధిలో ఉన్నాయి. కైకలూరు విషయానికి వచ్చేసరికి బుడ మేరు ప్రధాన సమస్య గా ఉన్నట్టు, దీన్ని విషయంలో ముందు చూపు అవసరమనిఎమ్మెల్యే డాక్టర్ కామినేని చెపుతూ వచ్చినా పరిష్కారం కాలేదు. కొల్లేరు వాసులకు కనీస సౌకర్యాలు కల్పించాలని, వారి డిమాండ్ లను సానుకూలంగా పరిష్కారం కనుగొనాలని ఎమ్మెల్యే ప్రభాకర్ పట్టుబడుతున్నారు. వా స్తావానికి కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చెప్పట్టిన తరువాత ఇప్పటి వరకు కొల్లేరుపై నాలుగుసార్లు ఉన్నత స్థాయి సమావేశాలు,జిల్లాస్థాయిలో మరిన్ని నిర్వహించారు. అయినప్పటికి ఏ సమస్య కొలిక్కి రాలేదు. సుప్రీం పరిధిలో కొల్లేరు అంశం ఉండటం ఒక ఎత్తయితే.. అధికారులు కూడా ప్రతి విషయాన్ని దీంతో ముడి పెడుతున్నారు.

**– పర్యాటకం ఏమైంది ?**–కొల్లేరు లో ఉపాధి అవ కాసాలు పెంచేందుకు 2014 లోనే సంకల్పం చేసినా అనుకున్నది సాధించలేకపోయారు. ఆటపాక పక్షులు కేంద్రం తప్ప మిగిలిన అంశాలు మూలనపడ్డయి. బోటింగ్, స్థానిక వంటకాలు, విదేశి పక్షులు సందర్శనకు వేసిన ప్రణాళికలు మూలనపడ్డాయి.

**– రెగ్యులేటర్ మాటేమిటి?**– కొల్లేరులోకి ఉప్పునీరు ప్రవేశించకుండా తలపెట్టిన మూడు రెగ్యులేటర్ల నిర్మాణం గాలికి వదిలేశారు. జగన్ జమానా లో ఈ మూడింటి కి పరిపాలన మోదం తలపడమే కాకుండా బడ్జెట్ అంచనాలనుఓకే చేశారు. కానీ తాజా గా రెగ్యులెటర్ల పనులు కానీ వీటి పై సమీక్ష కానీ జరిగితే ఒట్టు. ఇలాంటి పరిస్థితి లో ఎమ్మెల్యే లు ఎటు తేల్చుకోలేక పోతున్నారు.

## అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలిపిన టిడిపి నేతలు



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** పట్టణ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ అధ్యక్షతన పట్టణ దళిత నాయకుల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఎదురుగా గల అంబేద్కర్ విగ్రహానికి గురువారం రాత్రి పూలమాలలు వేసి కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపారు. వైసీపీ పార్టీ నాయకుల దాస్టికాన్ని, నీచ సంస్కృతిని ఖండించారు. యస్.సి సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పాతూరి అంబేద్కర్, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి బొబ్బర రాజ్ పాల్ కుమార్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా వెదురుకుప్పంలో అంబేద్కర్ విగ్రహంపై దాడి చేయడం దళితుల మనోభావాలను దెబ్బ తీయడమే అని ,ఇది దళితులను అవమానించడమేనని, విగ్రహ ధ్వంసం కేసులో వైసీపీ నేతలు గోవిందయ్య, ఇతరులు స్వయంగా పట్టుబడి జైలుకు వెళ్లినా జగన్ రెడ్డి మౌనంగా ఉండటం దేనికి సంకేతం అన్నారు.అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి ప్రభుత్వం మీద బురద జల్లడానికి ప్రయత్నించిన వైసీపీ నీచ సంస్కృతిని ప్రజా సంఘాలు,కుల సంఘాలు ముక్తకంఠంతో కూటమి నాయకులతో దళిత సంఘాలతో కలిసి పట్టణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమములో తోట కృపవరం,వెంపల రాజు,వసంతాటి మంగరాజు, తానిగడప సుమలత,మద్దిపాటి ఉదయ్,నిట్టా రామ్ కుమార్,దుద్దే దుర్గారావు,నాని క్రిష్,దోసూరి సుబ్బారావు, దళిత సంఘాల నేతలు పాల్గొన్నారు.

## అనుమానంతో భార్యను హత్య చేసిన భర్త





**ఏలూరు,మేజర్ న్యూస్:** చింతలపూడి మండలం సీతానగరం ప్రాంతానికి చెందిన కే నరేష్ కునాగలక్ష్మి అనేయువతితో 15 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. మూడేళ్ల నుండి ఏలూరులోని శనివారపు పేటలో నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు కుమారులు సంతాన. భార్యపై అనుమానంతో కత్తెరతో ఆమెను పలుమార్లు భర్త దాడి చేశారు.ఈ ఘటనలో ఆమెను ఆసుపత్రికి తరలించగా నాగలక్ష్మి మృతి చెందింది. త్రీటౌన్ సీఐ కోటేశ్వరరావు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.కాగామృతురాలి చెల్లెలు జి.సుప్రియ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో అక్కను హత్య చేసిన నరేష్ పై కఠిన చర్యలు తీసుకొవాలని కోరింది.

## సదుపాయాలు లేని ప్రాంతాలలో ప్రాథమిక వైద్యం చేయటం హర్షణీయం





కైకలూరు, మేజర్ న్యూస్, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం కైకలూరు ఏరియా సర్వసభ్య సమావేశం అధ్యక్షులు సూర్యప్రకాష్ అధ్యక్షతన స్థానిక బైపాస్ లోని లిటిల్ బాస్ ఫక్షన్ హాల్ లో గురువారం నిర్వహించారు. ప్రముఖ కీళ్ళు ఎముకలు, కీహెూల్ సర్జరీ స్పెషలిస్ట్ డాక్టర్ ఘంటసాల వెంకటేష్ ఆధ్వర్యంలో వైద్య విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది.. రూరల్ ఏరియా లో ఎలాంటి సదుపాయాలు లేని ప్రాంతాలలో ప్రాథమిక వైద్యం చేయటం వారి మన్ననలు పొందటం ప్రశంసనీయమని అన్నారు. వయస్సు పైబడిన వారిలో కీళ్ళు అరుగుదల సర్వసధారణమని సకాలంలో వస్తే కీళ్ళ మార్పిడి అవసరం లేకుండానే అతి తక్కువ ఖర్చుతో కొన్నేళ్ల వరకు మోకాళ్ళకు ఆధునిక పద్ధతిలో మెరుగైన చికిత్స చేయవచ్చన్నారు.ఏలూరు మురళీ కృష్ణా సూపర్ స్పెషలిటీస్ హాస్పిటల్ లో పేద ప్రజలకు నెలకు రెండుసార్లు ఉచిత వైద్యసలహాలు ఇవ్వబడునని అన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘ అధ్యక్షులు బి.వెంకటరాజు మాట్లాడుతూ కొల్లేరు ఏరియా నుండి మంచి వైద్యులను పొందటం మన అదృష్టమని మీ పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి అతిధులు గా రాష్ట్ర ఫెడరేషన్ నాయకులు స్థానిక రాజకీయ నాయకులు ప్రభుత్వ అదినాయకులతోకలిసి సంబరాలు జరుపుకుంటున్నామని అన్నారు.

## దివ్యాంగుల డాన్స్ షోకు ఎమ్మెల్యే బాలరాజు ఆర్థిక సహాయం

**జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్ :** దివ్యాంగులలో ఆత్మస్థైర్యాన్ని నింపి వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయాలని సూపర్ టాలెంట్ డాన్స్ షోకు ఆర్థిక సహాయం అందించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు. దివ్యాంగుల ప్రతిభను వెలుగులోకి తెచ్చే ఉద్దేశంతో జరగబోయే దివ్యాంగుల సూపర్ టాలెంట్ డాన్స్ షో కు చిర్రి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.20వేలు ఆర్థిక సహాయం అందించారు.ఈ నెల 19వ తేదీ ఆదివారం కుక్కునూరు మండలం మారేడుబాక గ్రామంలో ఈప్రత్యేక కార్యక్రమం జరగనుంది. సుప్రీం సినిమా ద్వారా ప్రసిద్ధి పొందిన దివ్యాంగుల డాన్స్ మాస్టర్ నాగేశ్వరరావుస్వయంగా ఎమ్మెల్యే బాలరాజుని క్యాంపు కార్యాలయంలో కలసి ఆహ్వానించారు. తానుతప్పక హాజరవుతానని కార్యక్రమం విజయవంతం కావడానికి అవసరమైన అన్ని సహాయాల ను అందిస్తానని ఎమ్మెల్యే బాలరాజు హామీ ఇచ్చారు. దివ్యాంగులలో ఆత్మవిశ్వాసానికి ప్రతిభకు తోడుగా నిలిచే ఇలాంటి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ మద్దతు ఇవ్వడం తమ సామాజిక బాధ్యతగా భావిస్తున్నానని ఎమ్మెల్యే బాలరాజు పేర్కొన్నారు.దివ్యాంగులతోగొప్ప కార్యక్రమాన్ని నిర్వహించనున్న దివ్యాంగుడు డాన్స్ మాస్టర్ నాగేశ్వరరావును శాలువ కప్పి సన్మానించారు.

## జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు భారీ ఊరట

**మొదటిపేజి తరువాయి**

తెలియజేయాలని సూచించారు. తగ్గింపు జీఎస్టీని అన్ని వర్గాల వ్యాపారస్తులు అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జీఎస్టీ అధికారులు, మండల అభివృద్ధి అధికారి భార్గవి, తహశీల్దార్, పలు వ్యాపార వర్గాల ప్రతినిధులు,మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు వేణు, ఇతర మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి, రఘు, వాసు, శ్రీనివాస్,కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎఎంసి ద్వారా ఆదాయం వచ్చేలా కార్యచరణ

**మొదటిపేజి తరువాయి**

చైర్మన్ కొత్తపల్లి నాగరాజు, ఏఎంసి వైస్ చైర్మన్ యాడ వల్లి వెంకటేశ్వరరావు,మండల పార్టీ అధ్యక్షులు కరిమెరక నాగరాజు,మండల కార్యదర్శి కల్లేపల్లి సతీష్ రాజు,పేరిచర్ల బాలరాజు,పొత్తూరి వెంకటేశ్వర రాజు, డీసీ వైస్ చైర్మన్ మంతెన సాయి లచ్చిరాజు,కరిమెరక శ్రీనివాసరావు,గురుగుబిల్లి వెంకట సత్యనారాయణ, కాగిత మహంకాళి,కాగిత బుజ్జి, ఆరేపల్లి వెంకటేష్, కుచ్చు శివకృష్ణ, కర్రీ శ్రీనివాసరావు, యర్రారవి, చెన్నం శెట్టి బాబి, చారిక త్రిమూర్తులు, లంక ప్రకాష్, నాయకులు కార్యకర్తలు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఫెన్సింగ్ పోటీలకు అర్హత సాధించిన జడ్పీ హైస్కూల్ విద్యార్థినులు

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** స్కూల్ గేమ్స్ అండ్ ఫెరడేషన్ తరుపున వీరవసారంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఫెన్సింగ్ పోటీలలో జంగారెడ్డిగూడెం జడ్పీ బాలుర హై స్కూల్ కు చెందిన 9వ తరగతి విద్యార్థిని కొప్పుల కీర్తన అండర్ 17లో ,7వ తరగతి విద్యార్థిని గణపవరపు సాయి దాత్రి అండర్ 14 కేటగిరిలో రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో ప్రధానోపాధ్యాయులు పట్నాల సోమశేఖర్ మాట్లాడుతూ ఈ డివిజన్ నుండి ఫెన్సింగ్ పోటీలలో మొట్టమొదటిసారిగా తమ విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. వీరికి తమ ఫిజికల్ డైరెక్టర్స్ ద్వారా మరింత మెరుగైన శిక్షణ ఇప్పించి జాతీయ స్థాయిలో రాణించే విధంగా కృషి చేస్తానన్నారు. వీరికి శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ భూదేవి కామేశ్వరీలను అభినందించారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ చిక్కాల సత్యనారాయణ,సిడి కామేశ్వరి విద్యార్థినులను అభినందించారు. రాష్ట్రస్థాయిలో ఎంపిక కాబడిన కీర్తన,సాయిదాత్రిలు మాట్లాడుతూ తమ విజయానికి కృషి చేసిన పీడీలకు,ప్రధానోపాధ్యాయులకు, తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఫస్ట్ అసిస్టెంట్ కె.శివప్రసాద్,స్టాఫ్ సెక్రటరీ నబీ, తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల జిల్లా అప్పిలేట్ ట్రిబ్యునల్ మెంబెర్ దుర్గాప్రసాద్‌కు రాష్ట్రస్థాయి అవార్డు



**భీమవరం,మేజర్ న్యూస్** : భీమవరం శ్రీకృష్ణదేవరాయ సాంస్కృతిక సమితి ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించిన అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటీవల రాష్ట్రస్థాయి అవార్డును పొందిన వయోవృద్ధుల జిల్లా అప్పిలేట్ ట్రిబ్యునల్ మెంబెర్ మేళం దుర్గాప్రసాద్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా తరఫున శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మేళం దుర్గాప్రసాద్ పశ్చిమగోదావరి జిల్లాలో వయోవృద్ధుల సమస్యలపై స్వయంగా పర్యవేక్షిస్తూ, పలువురు వృద్ధులకు సేవలు అందించినందుకు గాను రాష్ట్రస్థాయి అవార్డుకు వీరు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మేళం దుర్గాప్రసాద్ సేవలు ప్రశంసనీయమని, ఒక్క రూపాయి పారితోషికం తీసుకోకుండా ప్రతివారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించే పీజీఆర్ఎస్ నందువయోవృద్ధుల సమస్యలపై ఉచిత సర్వీస్ ను అందజేయడం చాలా అభినందించాల్సి న విషయం అన్నారు. వృద్ధుల సమస్యల పరిష్కారంపై వారికి పూర్తి అవగాహన ఉందని ఇప్పటివరకు చాలా కేసులను ట్రిబ్యునల్ ద్వారాపరిష్కరించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవలను అందించడానికి వారికి దేవుడు పూర్తి ఆయురారోగ్యాలు కలగజేయాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ సందర్భంలో జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అడ్డాల నాగ సూర్య సత్యనారాయణ,శ్రీకృష్ణదేవరాయ సాంస్కృతిత సమితి కార్యదర్శి మెంటే పార్థసారథి, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ అధికారి దాయన సురేష్ చంద్రజీ,రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుసునూరి రామచంద్రరావు,సంయుక్త కార్యదర్శి వీకే వీర రాఘవరావు, జిల్లా ప్రధానకార్యదర్శికోటికలపూడి చిట్టివెంకయ్య, భీమవరం సంఘం సహా అధ్యక్షులు ప్రొఫెసర్ మట్లపొడి సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి బోనం పాండు రంగారావు, శ్రీ విజ్ఞానం వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగ సాయి, జిల్లా వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి బి.రామ్ కుమార్, వయోవృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఔషధాలపై జిఎస్టి తగ్గింపు :



**డివిజనల్ అధికారి అబీద్ అలీ**

**కొయ్యలగూడెం రూరల్ ,మేజర్ న్యూస్** : ఇటీవల కేంద్ర ప్రభుత్వం సంస్కరణలో భాగంగా జిఎస్టి లో చేపట్టినటువంటి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ లో మార్పులపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జంగారెడ్డిగూడెం డివిజనల్ ఔషధ తనిఖీ అధికారి అబీద్ మెడికల్ షాపు యాజమాన్యంతో పాటు రోగులకు అవగాహనాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యజీవితంలో చిన్నవారి నుండి పెద్దవారూ వరకు ప్రతి ఒక్కరు ఔషధాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అటువంటి ఔషధాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా ప్రజలు బిల్లును అడిగి తీసుకోవాలని అన్నారు. జిఎస్టి లో వచ్చిన మార్పులను ప్రజలు గమనించాలని, మెడికల్ షాప్ యజమానులు నిషేధిత మందులను అమ్మకూడదని షాపులపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తామని వివరించారు. మెడికల్ షాప్ యాజమాన్యం పలువురు పాల్గొన్నారు.

## గోపాలపురం మార్కెట్ యార్డ్ కార్య వర్గ సమావేశం



**ద్వారకా తిరుమల,మేజర్ న్యూస్**: గోపాలపురం ఏ యమ్ సి కార్య వర్గ సమావేశం స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణంలో ఎయమ్ సి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు అధ్యక్షతన గురువారం ఉదయం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ నందు నిర్వహిస్తున్న నిమ్మకాయల క్రయ విక్రయాల కు సంబంధించిన పలు అంశాలు కమీషన్ వ్యాపారులు,మార్కెటింగ్ సిబ్బంది చేసిన అన్ని అంశాలను పరిశీలించి పలు తీర్మానాలు చేశారు. స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక కృషితో మార్కెట్ యార్డ్ అన్ని వసతులతో అభివృద్ధి చేసి రైతులకు మెరుగైన సేవలు అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణ గారు,ఎం యమ్ సి వైస్ చైర్మన్ పోతన ధర్మరాజు, సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు,మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌లు కూనమపం ప్రసాద్,స్తానిక నిమ్మకాయ కమిషన్ వ్యాపారులు,ఎం యమ్ సి అధికారులు, మండల ఐ టి డి పి పార్టీ అధ్యక్షులు ఏపూరికిషోర్, మండల పార్టీ నాయకులు, నాదెళ్ల వెంకటేశ్వరరావు, యలమంచిలి బాబీ,ఘంట శ్రీనివాసరావు, పాకనాటి శేషు,జంగా కృష్ణమూర్తి, బోట్ల సాయి, తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక ఔషధాలపై భారీ ఊరట : విస్తరణ అధికారి సుబ్రహ్మణ్యం



**కొయ్యలగూడెం రూరల్ .మేజర్ న్యూస్** దీర్ఘకాలిక ఔషధాలపై ప్రభుత్వం నుండి ఐదు శాతం వరకు జీఎస్టీ తగ్గించిందని రోగులకు ఇది లాభదాయకంగా ఉంటుందని బయ్యనగూడెం ప్రభుత్వ వైద్యులు లుక్ స్టీఫెన్ అన్నారు. క్యాన్సర్, షుగర్, బిపి, గుండె సంబంధిత , మూత్రపిండ వ్యాధులు, వంటి మందులపై కూడా జిఎస్టి ధరలు తగ్గాయని ప్రజలు అవగాహన కలిగి కొనుగోలు చేయాలని ఆరోగ్య విస్తరణ అధికారి ఎల్ సుబ్రహ్మణ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఎన్ శైలజ ,సూపర్వైజర్లు సత్య కృష్ణ ప్రసాద్ ,వెల్ఫేర్ అసిస్టెంట్ డి .శ్రీనివాస్, ఆసుపత్రి సిబ్బంది ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలకు పౌష్టికాహారం, మిల్లెట్స్ పై అవగాహన



**ఉండి ,మేజర్ న్యూస్** : ఉండిలోని సమగ్ర శిశు అభివృద్ధి సేవల (ఐసీడీఎస్) ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు పోషకాహారం,ముఖ్యంగా చిరుధాన్యాల (మిల్లెట్స్) ప్రాముఖ్యతపై కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) నందు ప్రత్యేక అవగాహన కార్యక్రమం జరిగింది. పోషక మాసం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి సీడీపీఓ వాణి విజయరత్నం పర్యవేక్షణ వహించారు. మిల్లెట్స్ ఆహార పదార్థాల డెవెఈ సందర్భంగా మిల్లెట్స్ (చిరుధాన్యాలు)తో తయారుచేసిన వివిధ ఆహార పదార్థాల డెమో స్టాల్ ను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి హాజరైన అంగన్‌వాడీ కార్యకర్తలకు తక్కువ కొవ్వు,పంచదార లేని పోషకాహార పదార్థాల తయారీ విధానంపై నిపుణులు అవగాహన కల్పించారు. ఊబకాయం నివారణకు పంచదార తగ్గించాలి ఆహారంలో పంచదార వాడకాన్ని గణనీయంగా తగ్గించాల్సిన ఆవశ్యకత గురించి ఈ సందర్భంగా వివరించారు. ముఖ్యంగా, నేటి సమాజంలో పెరుగుతున్న ఊబకాయం (స్థూలకాయం) నివారణకు ఈ మార్పు ఎంత కీలకమో నొక్కి చెప్పారు. ప్రజల్లో ఆరోగ్యం పట్ల, పౌష్టికాహారం పట్ల అవగాహన పెంపొందించడంలో అంగన్‌వాడీ కార్యకర్తల పాత్ర కీలకమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డేబోరా, మిస్సేన, మల్లికార్జున రావు, సూపర్వైజర్‌లు పి.బాల కుమారి,మేరీ,నిర్మల తో పాటు ఐసీడీఎస్ అధికారులు ,అంగన్‌వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పంట భూముల్లో నేవి ఆయుధ డిపో వద్దు



**– సిపిఐ నేతలు అక్కినేని వనజ,కృష్ణ చైతన్య**

**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్** : పచ్చని వ్యవసాయ భూములలో కాకుండా వేరే చోట నిస్సారమైన ఉన్న భూములలో నేవీ ఆయుధ డిపో పెట్టుకోవాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ,జిల్లా కార్యదర్శి ఎం.కృష్ణ చైతన్య సూచించారు. గురువారం వంకవారి గూడెం పంచాయతీ మడకం వారి గూడెం గ్రామంలో గిరిజనులతో సమావేశమై ఆయుధ డిపో నిర్మాణ ప్రాంతంలోని పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామానికి వచ్చి అధికారులు, పాలకపక్ష నేతలు నేవీ ఆయుధ డిపో వలన ఉపాధి కల్పిస్తామని చెప్పితే నమ్మవద్దని అన్నారు. ఏజెన్సీ గ్రామాలలో ఏవైనా ఫ్యాక్టరీలు పెట్టాలంటే గ్రామసభ ఆమోదం, పీసా చట్టం అనుమతులు తప్పకుండా ఉండాలని సూచించారు. ఈ అనుమతులు లేకుండా నావి ఆయుధ కర్మాగారం పెట్టడానికి ఆస్కారం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కంపెనీల పేరుతో సుమారు నాలుగున్నర లక్షల చెట్లు నరికి వేశారని అన్నారు. గిరిజనులు అంతా ఐక్యంగా ఉంటే వామపక్షాలు మీకు అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. నేవీ అయిదు డిపో మాకు వద్దు అంటూ పెద్ద ఎత్తున గిరిజనులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొప్పుల నాగరాజు, మండల కార్యదర్శి కారం దారయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మునీరు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు తగరం బాబురావు, అఖిలభారత రైతు కూలీ సంఘం నాయకులు ఈ భూషణం, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, బుట్టాయిగూడెం సిపిఐ మండల కార్యదర్శులు జేవీ రమణ రాజు, టి ఆంజనేయరాజు, చొదం దుర్గ, వామపక్ష నాయకులు బాల యేసు, బాడిశ రాము, కొన్ని లక్ష్మణ్, వీరంకి దుర్గారావు, కు రాకుల బాబురావు, కోరం బుజ్జి, బేతి కిషోర్ ,కొర్లపాటి బాబు, కంచర్ల గురవయ్య, పీసా కమిటీ సభ్యులు ఎం శేషారావు ,ఎం మల్లేశ్వరరావు, గిరిజనులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **MEDIDA VIJAYA MANI** (new name), residing at 1- 112, MALIKIPURAM, MALIKIPURAM MANDAL, E.G Dt., A.P changed my name **MEDIA VIJAYA MANI** (old name) to **MEDIDA VIJAYA MANI** (new name). Henceforth, all my documents, Passport etc. will be continued with my new name shall henceforth be known as **MEDIDA VIJAYA MANI**.

# రూ.36.లక్షల సిఎం సహాయ నిధి

**- అందజేసిన మంత్రి కొలుసు పార్థసారథి**
**- నూజివీడు నియోజకవర్గంలో ఇప్పటి వరకు 950 మందికి రూ.7కోట్లు అందజేత**



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** పేదల మెరుగైన వైద్యం కోసరం ప్రభుత్వం వేల కోట్లు కేటాయించిందని, రాష్ట్రంలో 5.50కోట్ల ప్రజలకు ఎన్.టి.ఆర్ వైద్యసేవ ద్వారా ఆరోగ్య సేవలు అందిస్తున్న కూటమి ప్రభుత్వం అని మంత్రి తెలిపారు.అపత్కాలంలో ఉన్న నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి, అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.నూజివీడు నియోజకవర్గంలో 68మంది కుటుంబాల కు గానుసుమారు,రూ,36లక్షలు,చాట్రాయి మండలం 15 మంది కుటుంబాలకు రూ.7.82.139లక్షలు ఆగిరిపల్లి మండలంలో 10 మంది కుటుంబాలకు రూ,4.89.693లక్షల, ముసునూరు మండలంలో 6గురి కుటుంబాలకు రూ,5.69.105లక్షల,నూజివీడు మండలంలో 20 మంది కుటుంబాలకు గాను,రూ,9.07.071లక్షల నూజివీడు పట్టణానికి చెందిన 15మంది కుటుంబాలకుగాను రూ.7.35.317లక్షలలి ఇతర ప్రాంతాలకు చెందిన ఇరువురికి రూ.1.12.902లక్షల చెక్కులను అందజేసిన మంత్రి వర్యులు.బాధిత కుటుంభాలు తాము ఒక ప్రవేట్ హాస్పటల్లో చికిత్స చేయించుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి బిల్లులు మంజూరు చేయమని మంత్రిని తక్షణమే అడుగగా మంత్రి తక్షణమే స్పందించి కొన్ని రోజులకే చెక్కులు మంజూరుచేయించి బాధిత కుటుంబాలకు అందజేశారు.గతంలో వైద్యం చేయించుకున్న వారు వైద్యం చేయించుకున్న బిల్లులను మా కార్యాలయంలో అందజేస్తే ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఆర్ధిక సహాయం వెంటనే అందజేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి భార్గవి,తహశీల్దార్ పిఎన్వి ప్రసాద్, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నక్కనబోయిన వేణు,నూజివీడు ముసునూరు, చాట్రాయి మండల తెలుగుదేశం పార్టీఅధ్యక్షులు రఘు, వాసు, శ్రీనివాస్,అధికారులు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జి.ఎస్.టి తగ్గుదల పై అవగాహన కలిగి ఉండాలి



**పాలకొల్లు,మేజర్న్యూస్:** లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో సూపర్ జీఎస్టీ.సూపర్సేవింగ్స్ కార్యక్రమంపైసచివాలయంలు. హైస్కూల్ లు. కాలేజీలలో అవగాహన కార్యక్రమమాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ తాళ్ల మూర్తి బాబు పాల్గొని జీఎస్టీ ప్రాముఖ్యత వివరించారు. కాలేజీ విద్యార్థులకు జీఎస్టి టెస్ట్ నిర్వహించి వారిలో ముగ్గురిని ఎంపిక చేయడం జరిగిందని.గ్రామస్థాయిలో ప్రతి ఇంటికి జీఎస్టీ కరపత్రములు పంపిణీ చేయడం జరిగిందని మూర్తి బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో చింతపర్రు సర్పంచ్ గుమ్మాపు పెద్దిరాజు. లంకలకోడేరు గ్రామనాయకులునెక్కంటి ఆదినారాయణ. పి.సత్య నారాయణ రాజు. నెక్కంటి దుర్గాప్రసాద్. గవరపేట సర్పంచ్ పొలిమేర వెంకటేశ్వరరావు. శివదేవుని చిక్కాల కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ వద్దే సోమశేఖర్,పూలపల్లి గ్రామ నాయకులు శ్రీహరి రాజు. సెక్రటరీలు పాల శ్రీనివాస్.బంగారు శివరామకృష్ణ. కానూరి రాజేష్ కుమార్. మహమ్మద్ ఓవైసీ ఆలీ. నాగమణి. వెల్ఫేర్ మాధురి. జీఎస్టీ ఛాంపియన్లు బాలాజీ. పిహెచ్ఎన్పి ఎలిజిబెత్. సూపర్వైజర్లు జి,ఉదయ్చందర్. ఎస్.కె అమలేశ్వరరావ్. ప్రధానోపాధ్యాయులు పట్ల రాము. జివిటి కుమార్. ప్రిన్సిపాల్ రమేష్ రాజు.ఎం ఎల్ హెచ్ పిలు.ఏ ఎన్ఎంలు. హెల్త్ అసిస్టెంట్లు. ఆశాకార్యకర్తలు.అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాట్నాలమ్మ దేవస్థానంలో పేద జంటలకు సామూహిక వివాహాలు





**- నూతన కమిటీ ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే చింతమనేని**

**పెదవేగి,మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన పెదవేగి మండలం రాట్నాలకుంటలో వేంచేసిన శ్రీ రాట్నాలమ్మ అమ్మవారి దేవస్థానంలో గురువారం నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి ఆలయనూతన కమిటీ చైర్మన్ మన్నే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కమిటీ బృందం,స్థానిక ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అంతరాలయంలోని శ్రీ రాట్నాలమ్మ అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేకంగా కుంకుమ పూజలు నిర్వహించారు. పూజల అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను, చిత్రపటాలను, ఆలయ అర్చకులు నిర్వాహకులు ఎమ్మెల్యేకి అందజేసి శాలువాలతో సత్కరించారు. ఆలయ మండపంలో నూతన ట్రస్ట్ బోర్డు సభ్యుల చేత గురువారం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ "త్వరలో శ్రీరాట్నాలమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో పేద జంటలకు సామూహిక వివాహాలు నిర్వహిస్తాం అని, ఎన్ని వందల మందికి అయినా, ఉచితంగా తాళిబొట్టు అందిస్తాం,కుల మతాలకు అతీతంగా వారి వారి సాంప్రదాయ పద్ధతుల్లో హిందువులకు వేద పండితుల ఆధ్వర్యంలో, ముస్లింలకు మౌజాన్ ఆధ్వర్యంలో, క్రైస్తవ జంటలకు పాస్టర్ల అధ్వర్యలో ఖర్చు మొత్తం మేమే భరించి అంగరంగ వైభవంగా సామూహిక కల్యాణాలు జరిపిస్తాం అని తెలిపారు. ఆలయం ఆధ్వర్యంలో వృద్ధాశ్రమ ఏర్పాటుకు సైతం స్థలం మంజూరు చేయడానికి తాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, అదేవిధంగా వృద్ధాశ్రమ నిర్మాణానికి సైతం తన చింతమనేని చారిటబుల్ ట్రస్ట్ నుంచి కూడా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా 16 లక్షల రూపాయలను వెచ్చించి అమ్మవారికి వెండి తాపడం చేయించిన దెందులూరు మండలం సోమవరపాడు గ్రామ వాస్తవ్యులైన అన్నే శివకృష్ణని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో దెందులూరు ఏఎంసి చైర్మన్ గారపాటి రామసీత ,బీజేపీ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ , పలు కార్పొరేషన్లు డైరెక్టర్లు, నామినేటెడ్ పదవుల గ్రహీతలు సహా పలువురు ప్రజా ప్రతినిధులు, సహకార సొసైటీల చైర్మన్లు, మండల పార్టీల అధ్యక్షులు, గ్రామ పార్టీల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జిలుతోపాటుపలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా సత్కారం



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా భీమవరంలోని శ్రీ కృష్ణదేవరాయ కళ్యాణ మండపంలో జిల్లా కలెక్టర్ సి.నాగరాణి ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ విభాగంలో బాగా కృషి చేసిన వారిని సన్మానించారు. అందులో భాగంగా పెనుమంట్ర మండల యూనిట్ నుండి ఓడూరు గ్రామానికి చెందిన విశ్రాంత డిగ్రీ కళాశాల సూపర్రెంటెంట్ చిలువూరి శివ రామరాజు, వెలగలేరు గ్రామానికి చెందిన పడాల కేశవరెడ్డిని కలెక్టర్ నాగరాణి సన్మానం చేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో మండలం లోని సీనియర్ సిటిజన్స్ సభ్యులు పడాల జగన్నాథ రెడ్డి, చిర్ల నరసింహారెడ్డి, కర్రీ కృష్ణారెడ్డి, కొనాల నర్సిరెడ్డి, ఖండవిల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.కాగా సన్మాన గ్రహీతలను ఈ సందర్బంగా పలువురు పెన్షన్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు.

## అనుమతులు లేకుండా బాణాసంచా తయారు చేస్తే చర్యలు

**- ఆర్డిఓ దాసిరాజు,డీఎస్పీ శ్రీవేద**



**నరసాపురం, మేజర్ న్యూస్:** ప్రభుత్వ అనుమతులు లేకుండా బాణాసంచా తయారు చేసిన, అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో దాసిరాజు హెచ్చరించారు. గురువారం మండలంలోని లక్ష్మనేశ్వరంలో అధికారులు తాళాలు వేసిన బాణాసంచా తయారీ కేంద్రాలను ఆయన పరిశీలించారు. అనంతరం పాలకొల్లు రోడ్లో ఉన్న విక్రయ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా బాణాసంచా తయారు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అటువంటి వ్యక్తులపై క్రిమినల్ కేసుల నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధన మేరకు వ్యాపారాలు చేసుకోవాలని ఆయన సూచించారు. డీఎస్పీ శ్రీవేద, తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ, పట్టణ రూరల్ ఎస్సైలు సీఐలు వీఆర్వోలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో విచ్చలవిడిగా నకిలీ మద్యం విక్రయాలు



**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో విచ్చలవిడిగా నకిలీ మద్యం విక్రయిస్తున్నారని దాన్ని వెంటనే అరికట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని వైఎస్ ఆర్సీపీ. రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్య దర్శి, కాకినాడ జిల్లా మహిళా విభాగం ఇంఛార్జి.కర్రా జయ సరిత డిమాండ్ చేశారు, అమాయక ప్రజలు ప్రాణాలను కాపాడతామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి నేతలు ఇప్పుడు ఇష్టాను రాజ్యాంగంగా కల్తీ మద్యాన్ని నిక్రయిస్తున్నారని, ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు, రాష్ట్రంలో నకిలీ మద్యం ఏరులై పారుతుందని, మీడియా ఏకరువు పెడుతున్న అధికారులు పాలకులు పట్టించుకోకపోవడం ప్రభుత్వ చిత్త శుద్ధి ఏ పాటిదో తో తెలియజేస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు, కల్తీ మద్యం సూత్రధారి అని చెబుతున్న టిడిపి నాయకుడు విదేశాలకు పారిపోయి తనకు అనారోగ్యంగా ఉందనీ చెప్పడం లోఎవరి పాత్ర ఉందో తేల్చాలని జయ సరిత డిమాండ్ చేశారు. నకిలీ మద్యం ఏరులై పారుతున్న ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఏమైపోయారని ఆమె ప్రశ్నించారు. మహి ళా శక్తి అంటు మహిళలుకు ప్రాధాన్యం అంటూ చెప్పే చంద్రబాబు మహిళల తాళిబొ ట్లు ఉంటాయో వూడిపోతాయో తెలియని పరిస్థితి తీసుకొచ్చారని విమర్శించారు. వెంటనే కల్తీ మద్యాన్ని అరికట్టి కల్తీ మద్యం ఘటనలో దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలని జయ సరిత డిమాండ్ చేశారు.

# బయ్యనగూడెం - సరిపల్లి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

**- హర్ష వ్యక్తం చేస్తున్న ప్రజలు**



**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ :** కొయ్యలగూడెం మండలం భయ్యనగూడెం గ్రామం నుండి సరిపల్లి ,తూర్పుగోదావరి జిల్లా రేగులగుంట వరకు రోడ్డు నిర్మాణానికి రూ. 3 కోట్ల రూపాయలు నిధులను కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు,సరిపల్లి నుండి ఏజెన్సీ గ్రామాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న ప్రజలకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. సరిపల్లి రోడ్డు మీదగా వంగ బొత్తప్పగూడెం, డిప్పకాయలపాడు, వరకు 9.కిలోమీటర్లు మేరకు నూతన రోడ్డు నిర్మాణ పనులను చేపట్టుటకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని చింతలపూడి రాజకీయ పరిశీలకులు పారేపల్లి రామారావు సంబంధిత శాఖ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయన్న గూడెం గ్రామంలో 500 మీటర్లు వరకు సిమెంటు రోడ్డుకు అదేవిధంగా పొంగుటూరు గ్రామం నుండి యర్రాన్నగూడెం. వరకు కొత్తరోడ్డు నిర్మించుటకు కృషి చేసినటువంటి జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు,ఎంపి సభ్యులు పుట్టా మహేష్ యాదవ్ కి,శాసనసభ్యులు చిర్రి బాలరాజుకు,రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్‌కు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నామని అన్నారు. బయ్యాన్నగూడెం అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలను అందించిన జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి మద్దు తేజకు,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పారేపల్లి నరేష్‌కు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బలం నరేష్‌కు,గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు.

# పార్టీ విధేయులకు పట్టం కట్టిన టిడిపి అధిష్టానం

**- మంత్రి పార్థసారధి అధ్యక్షతన వివిధ విభాగాలకు అధ్యక్షులుగా ఎన్నిక**



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** ఆగిరిపల్లి మండల తెలుగుదేశం పార్టీ పలు విభాగాలకు అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులు ప్రకటించిన మంత్రికొలుసు పార్థసారధి. గురువారం కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మండలానికి చెందిన గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, తెలుగుదేశం సభ్యులు అందరూ కలసి తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, ఎస్, సెల్,బి.సి, సెల్, పలు విభాగాల అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నిక కాబడిన వారు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో మమ్మును ఆశీర్వదించి ఇంతటి గురుతర బాధ్యత మాకు అందించిన మంత్రి పార్థసారధికి,తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలకు మాప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తు న్నామన్నారు,మండల తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి మా వంతు కృషి చేస్తామని, ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి సంక్షేమ ఫలాలు హర్హులైన ప్రజలందరికీ అందేలా మావంతు సహాయసహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణాజిల్లా ఎస్పీని కలిసిన 'దేశం' నేత నాయుడు

**మచిలీపట్నం / నరసాపురం, మేజర్ న్యూస్:** ఇటీవల కృష్ణాజిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వి.విద్యాసాగర్ నాయుడుని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు.గురువారం మచిలీపట్నంలోని ఎస్పీ కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీరు ఇరువురు పలు విషయాలపై కొద్దిసేపు మాట్లాడుకున్నారు.

# దళితులను దగాచేసిన చరిత్ర మాజీ సీఎం జగన్ సొంతం





**- ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** దళితులను దగాచేసిన చరిత్ర మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి సొంతమంటూ చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తీవ్రస్థాయిలో విమర్శించారు. అదే అహంకారాన్ని కొనసాగిస్తూ చిత్తూరు జిల్లా దేవకుప్పం మండలం దేవరపట్నం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి సైతం నిప్పుపెట్టిన సంస్కృతి సైతం వైసిపి నాయకులదేనని ధ్వజమెత్తారు.ఇదేఅంశంపై గురువారం ఏలూరులోదళితనేతలు కదంతొక్కారు.తొలుతఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బడేటి చంటి తన సంఘీభావం తెలిపారు. అనంతరం స్థానిక పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ర్యాలీగా పాతబస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్, రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరిఆంజనేయులు మాట్లాడుతూ వైసిపి హయాంలో దళితుల్ని అవమానించి, అణచివేయాలని నుకోవడం నిజంకాదా అని ప్రశ్నించారు. అదే విషసంస్కృతిని మాజీ సీఎం జగన్ తాడేపల్లి ప్యాలెస్ నుండే ప్రస్తుతం కూడా నడిపించాలని చూస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం దళిత పక్షపాతిగా పేరుగాంచిందని, అటువంటి ఆటలను సాగనివ్వబోమని ఈసందర్భంగా వారుస్పష్టంచేశారు.కార్యక్రమంలో నాయకులు ఉన్నమట్ల సునీత,జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు జుంజు మోసెస్,కార్పొరేటర్ తంగిరాల అరుణా సురేష్,సన్నీ కోఆప్షన్ సభ్యులు జాలా బాలాజీ,మాజీ వైస్ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, ఏలూరు నగర ఎస్సీసెల్ అధ్యక్షులు పెద్దాడ రమణ, కార్యదర్శి మెల్లిపాక వెంకన్న,ఎస్సీసెల్ నాయకులు పెద్దపూడి లోవరాజు,మేతరఅశోక్, పొణంగి యోహాను,లక్కపోగు రవీంద్ర ,శ్రీకాకుళం రమేష్, కోడెల చంటి, వేముల రంగమ్మ, జ్యోతి, వేల్పుల అరుణ,వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 18 నెలల కాలంలో రూ.3కోట్ల 46 లక్షల సిఎం సహాయ నిధి



**ఉండి,మేజర్‌న్యూస్ :** అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో 3 కోట్ల 46 లక్షల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందించిన ఘనత తమకే దక్కిందని ఏపీ డిప్యూటీ స్పీకర్ ,ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణం రాజు అన్నారు. ఉండి మండలం పెద్దఅమిరం క్యాంపు కార్యాలయం వద్ద రఘురామ కృష్ణంరాజు 22 మంది బాధితులకు 10 లక్షల 30 వేల రూపాయలు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం అప్లికేషన్ పెట్టిన వారందరికీ అందించడం జరుగుతుందని వారు వివరించారు. ముఖ్యమంత్రి ఆఫీస్ ఈ సేవలో నిమగ్నమై ఉన్నారని ప్రజలందరూ కూడా ఈ వేగాన్ని చూసి సంతోషిస్తున్నారని బాధితులందరూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు తమ కుటుంబాల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు.

## ఏజెన్సీ చట్టాలను విస్మరించే అధికారులపై చర్యలు చేపట్టాలి

**- ప్రభుత్వానికి ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్**



**వేలేరుపాడు,మేజర్ న్యూస్ :** ఆదివాసి సంక్షేమ పరిషత్,ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో గురువారం వేలేరుపాడులో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి చట్టాలను అమలు చేయని అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు ముంపులో అనేక మంది గిరిజనులకు సరైన న్యాయం జరగలేదని భూమికి భూమి, నష్టపరిహారం కొరకు అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆయన అన్నారు. హక్కుపత్రాలు కల్గిన గిరిజనులకు భూమి లేదంటూ సాకులు చూపిస్తూ,ఆదివాసిల దగ్గర ఉన్నవి నకిలీ ధ్రువపత్రాలని తేల్చి చెప్పడం అధికారుల వంతైందని అన్నారు.మైదాన ప్రాంతాల పలసదారులు వేలేరుపాడు ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 చట్టానికి వ్యతిరేకంగా నివాసాలు ఏర్పరచుకొని అక్రమ కట్టడాలు నిర్మించి భూ కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు.ఆర్ అండ్ బి స్థలాలను ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్న వారిపై 1/70 చట్టం,1905 భూ ఆక్రమ నిషేధిత చట్టం,188 జీవో ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి ఊకె ముత్యాలరావు, ఏవీఎస్పీ మండల అధ్యక్షులు పొట్ల మోహన్ దొర,శ్రీకాంత్, గణేష్, బ్రహ్మయ్య, పుల్లారావు, వెంకటేష్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఫలదీకరణపై అతిథి ఉపన్యాసం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** స్థానిక సిఎస్‌టి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్ బాబు అధ్యక్షతన ఫలదీకరణ అనే అంశంపై జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అతిథి ఉపన్యాసం జరిగింది. అతిథిగా విచ్చేసిన డాక్టర్ కే సుధాకర్ ఎస్‌ఆర్‌ఆర్, సివిఆర్ అటానామస్ కాలేజీ, విజయవాడ వారు అతిథి ఉపన్యాసం ఇచ్చారు. జంతు శాస్త్ర అధ్యాపకురాలు ఆర్ విజయ కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇక్యూ ఏపీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం మధు, భౌతిక శాస్త్ర అధ్యాపకులు టీవీ రాంబాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బధిరుల వారోత్సవం





**భీమడోలు,మేజర్ న్యూస్** : బధిరులు తమ అభిప్రాయాలను సంకేతాల రూపంలో వ్యక్తపరచటం లక్ష్యంగా ప్రస్తుత సంవత్సరం అంతర్జాతీయ బధిరుల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు, జిల్లా వైద్య సేవల సమన్వయకర్త డాక్టర్ పాల్ సతీష్ కుమార్ తెలిపారు. సామాజిక ఆరోగ్య కేంద్రం వేదికగా జిల్లాస్థాయిలో ఆయన ఆధ్వర్యంలో అంతర్జాతీయ బధిరుల వారోత్సవం కార్యక్రమాన్ని గురువారం లాంఛనంగా ప్రారంభించారు. తొలుత సామాజిక కార్యకర్త, భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రంలో గతంలో పనిచేసిన ఫార్మసిస్ట్ మహిధర్ ఏర్పాటుచేసిన మదర్ థెరిస్సా విగ్రహానికి , సామాజిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకులు డాక్టర్ ఎన్ సునీత తో కలిసి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. భీమడోలు పురవీధుల్లో ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అంతర్జాతీయ బధిలుల వారోత్సవాలు ఈనెల 11వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు. దీనిలో భాగంగా వైద్యులు పాఠశాలలను సందర్శించి వినికిడి లోపం వల్ల ఇబ్బంది పడే బాలలను గుర్తించి వారికి ప్రత్యేక చికిత్స అందజేయడంతో పాటు, అవసరమైన వినికిడి పరికరాలు మంజూరుకు సిఫార్సు చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రం శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ ఆనంద్ పాల్గొన్నారు.

## అన్ని వాగ్దానాలు నెరవేర్చిన కూటమి ప్రభుత్వం

### - మంత్రి నిమ్మల రామానాయుడు,ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ



**పెనుమంట్ర,మేజర్ న్యూస్** : ఎన్నికలకు ముందు చేసిన అన్ని వాగ్దానాలను అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నిలుపుకుందని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు, గురువారం పెనుమంట్ర మండలంలోని మార్టేరు సెంటర్లో ఆటో డ్రైవర్ల సేవా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సభకు ఆయన అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హాజరై ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఎప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల 90 వేల మందికిగాను రూ.460 కోట్లు అంద చేయడం జరిగిందని అదేవిధంగా అర్హత కలిగిన ప్రతిఒక్కరికి లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు. ఆటో డ్రైవర్లపై ఉన్నపాత కేసులను తొలగించేందుకు గాను ప్రయత్నం చేస్తామని, ఇన్సూరెన్స్ కూడా తగ్గే విధంగా, షేర్ ఆటోలో లోడు వేసుకెళ్ళినప్పటికీ ఏ విధమైన కేసులు పెట్టకుండా అధికారులకు ఉత్తర్వులు జారీ చేస్తామని, ప్రతి ఆటో డ్రైవర్ సమస్యను అసెంబ్లీలో గలమెత్తి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని నిమ్మల ఆటో డ్రైవర్‌కు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి ఆచంట నియోజవర్గం నుండి నాలుగు మండలాల ఆటో డ్రైవర్లు భారీ సంఖ్యలో హాజరయ్యారు. పలువురు కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంగిడిగూడెం అంగన్వాడి స్కూల్‌కు దాతల సహాయం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్** : మండలంలోని పంగిడిగూడెం అంగన్వాడి కేంద్రానికి గ్రామానికి చెందిన దాతలు టిడిపి సీనియర్ నాయకులు ముళ్ళపూడి శ్రీనివాసరావు,పంపాన శ్రీను దాతృత్వంతో గురువారం గ్యాస్ స్టవ్,స్కూల్ టేబుల్ ను అందజేశారు. పిల్లల చదువుకు అంగన్వాడీ సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు మెరుగుపడేలా ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. పిల్లలు ఆరోగ్యానికి, విద్యాభివృద్ధి కోసం ఇలాంటి సహకారం మరింత పెరగాలని వారు ఆకాంక్షించారు.

# ముత్యాలపల్లి లో 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్'



**మొగల్తూరు,మేజర్ న్యూస్** : మండలంలోని ముత్యాలపల్లి గ్రామంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' కార్యక్రమాన్ని నిర్వహించారు.గురువారం జరిగినఈ కార్యక్రమంసందర్భంగా స్థానిక వ్యాపార దుకాణాలను సందర్శించారు. గత ప్రభుత్వ కాలంలో ఉన్న వస్తువుల ధరలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 అమలు తర్వాత లభిస్తున్న ధరలతో పోల్చి ప్రజలకు వివరించారు. కొత్త జీఎస్టీ విధానం అమలుతో నిత్యావసర సరుకుల ధరలు గణనీయంగా తగ్గి, సాధారణ ప్రజల జీవనంలో ఊరట కలుగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నరసాపురం పట్టణ టిడిపి అధ్యక్షులు- ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ,మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు, ఏరియా హాస్పిటల్ డైరెక్టర్ శంకరపు వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీ పి కత్తి ముంద ముత్యాలరావు,నాగిడి రాంబాబు, గ్రామ సర్పంచ్ అడ్డాల సూరిబాబు,అడ్డాల ఏడుకొండలు, జనసేన పార్టీ అధ్యక్షులు, కొల్లాటి బాలకృష్ణ, తిరుమాని భాస్కర్ రావు,కొల్లాటి పెంటయ్య, కొల్లాటి మూలస్వామి,కర్రీ వీరాస్వామి,పెదసింగు నాగేశ్వర రావు, దొంగ శ్రీను, దొంగ పెద్దబ్బులు,బెల్లపు ప్రసాద్, తిరుమాని రామారావు,దొంగ శ్రీను మెకానిక, తిరుమాని సత్యన్నారాయణ, తిరుమని శ్రీను,వాటాల శ్రీను, కడలి నాగేశ్వరావు, ముత్యాలరావు, రాధాకృష్ణ, కొల్లాటి కృష్ణ, బంధన నాగేశ్వరరావు, కొల్లాటి నాగేశ్వరావు, దొంగ శ్రీహరి, రేవుకృష్,తిరుమల రామారావు,దొంగ సత్యన్నారాయణ,కొల్లాటి బుల్లబ్బాయి, కడలి నాగేశ్వరావు, వీరవల్లి నాగేశ్వరావు, కొల్లాటి కోటేశ్వరావు, దొంగ పెద్దబ్బులు, కొల్లాటికృష్ణ, కొల్లాటిమారాజు,కొల్లాటి సాయిబాబు, తెలుగు దేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేత్ర పర్వంగా వసంతోత్సవం



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్**: ద్వారకాతిరుమల చిన్న వెంకటేశ్వర స్వామి వారి ఆశ్వయుజ మాస తిరు కళ్యాణ మహోత్సవములు ఆఖరి రోజు కావడంతో చువర్ణోత్సవం, వసంతోత్సవం, ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆలయంలో పడమర గోపురం వద్ద రాజాధి వాహనంపై స్వామి అమ్మవార్ల నుంచి అర్చకులు పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు. అనంతరం గ్రామ పురవీధులలో గజ,అశ్వముతో మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ గ్రామోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు స్వామివారికి టెంకాయలుసమర్పించి హారతులు అందుకున్నారు.అర్చకులు భక్తులపై వసంతాన్ని తిలకించారు. సాయంత్రం7 గంటలకు ద్వాదశ కోవెల ప్రదక్షిణలు,శ్రీ పుష్పయాగంతో ఉత్సవాలు పరి సమాప్తం అవుతాయి.

## శయన మహావిష్ణువు అలంకరణలో చిన్న వెంకన్న



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్**: పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయంలో స్వామివారి ఆశ్వయుజ తిరు కళ్యాణ మహోత్సవములు అత్యంత వైభవముగా నిర్వహిస్తున్నారు.దీనిలో భాగంగా ప్రతిరోజు రకరకాల అలంకారాలలో స్వామివారు భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పిస్తున్నారు.చివరి రోజు శయన మహా విష్ణు అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## 22న వాహనాలకు బహిరంగ వేలం

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్** : జంగారెడ్డిగూడెం ఆర్డిఓ కార్యాలయం పరిధిలో రవాణా శాఖ ద్వారా నిర్ణయించిన రవాణా, రవాణేతర వాహనాలకు ఈ నెల 22న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఉప రవాణా కమిషనర్ షేక్ కరీం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలన్ని జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డిపో నందు నిర్వహిస్తున్నరని,రూ.5వేలు ముందుగా చెల్లించి వేలంలో పాల్గొనాలి అన్నారు.

## మానసిక ఆరోగ్యంతోనే ఉన్నత విద్య : కౌన్సిలర్ సుధీర్



**ద్వారక తిరుమల, మేజర్ న్యూస్**: వరల్డ్ మెంటల్ హెల్త్ వీక్ లో భాగంగా ఏపిసి పంకజ్ కుమార్, జిసిడిఓ బి.నవీన ఆదేశాలు మేరకు గురువారం ఉదయం తిరుమలంపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఆ పాఠశాల సహా ప్రధానోపాధ్యాయుడు యు.ఫణి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో సమగ్ర శిక్ష అభియాన్ నుంచి జిల్లా మానసిక కౌన్సెలర్ ఎమ్.సుధీర్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఆరోగ్యం పై అవగాహన పెంచుకోవాలని, విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలని, పాఠశాలలో ఉపాధ్యాయుల నుంచి కొత్త కొత్త విషయాలు నేర్చుకోవాలని,నాణ్యమైన ఆహారం తీసుకోవాలని, భావోద్వేగాలను అదుపులో ఉంచుకుంటూ సత్ప్రవర్తన అలవాటు చేసుకోవాలని, విద్యార్థి దశ నుంచే లక్ష్యం ఏర్పరచుకుని చదవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలు పరిష్కారం అవడం లేదు ?



– సమావేశాల వల్ల ప్రయోజనం ఏమిటని ప్రశ్నించిన గ్రామస్తులు

**మండవల్లి /కైకలూరు, మేజర్ న్యూస్,** సమస్యలు పరిష్కారం కానప్పుడు గ్రామసభలు నిర్వహించి ప్రయోజనం ఏమిటని గ్రామస్తులు గ్రామసభలో ప్రశ్నించారు. మండల కేంద్రమైన మండవల్లి గ్రామసభ సర్పంచ్ మెండు ఝాన్సీ అధ్యక్షతన స్థానిక నాగేంద్ర స్వామి కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు డ్రైనేజీ విద్యుత్ స్తంభాలు కుళాయిలు త్రాగునీరు సమస్యలపై కొత్త ఇళ్లకు ఇంటి పన్ను ఎందుకు వసూలు చేయడం లేదని పంచాయతీ సర్పంచిని ప్రశ్నించారు. పంచాయతీ నిధులు బ్లీచింగ్ పారిశుద్ధ కార్మికులకు జీతాలకు ఇతర పనులకు ఖర్చు చేసామని కేవలం 40 వేలు మాత్రమే నిల్వ ఉన్నాయని ఇంటి పనులు 11 లక్షల రూపాయలు ఉన్నాయని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులు అప్పారావు ప్రశ్నించారు. నిధులన్నీ బ్లీచింగ్ జీతాలకు అయిపోతే గ్రామాభివృద్ధి ప్రజా సమస్యలకు ఏ విధంగా పరిష్కారం చూపిస్తారని ఆయన నిలదీశారు. రక్షత మంచినీటి పథకం కు సంబంధించిన నిచ్చెన పాడై సంవత్సరాలు గడుతున్న కొత్త నిచ్చిన ఏర్పాటు చేయకపోవడం బాధాకరమైన అన్నారు. కొత్తగా నిర్మించిన ఇండ్లకు ఇంటి పన్ను ఎందుకు వేయడం లేదని 11 లక్షల రూపాయలు ఉంటే ఎందుకు వసూలు చేయడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామ్ దుర్గాప్రసాద్, గుడివాడ చిట్టిబాబు, మల్లప్పుడు సత్తిబాబు, కార్యదర్శి గిరిజ తదితరులు పాల్గొన్నారు.

## బుట్టాయిగూడెం రోడ్డు నుండి లలితాదేవి గుడి వరకు రోడ్డు వేయాలి



**జంగారెడ్డిగూడెం,మేజర్న్యూస్:** జంగారెడ్డి గూడెంలో బుట్టాయిగూడెం రోడ్డు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయం నుండి లలితా దేవి గుడి వరకు రోడ్డు వెయ్యాలని గురువారం మున్సిపల్ కమిషనర్ కె.వి.రమణకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు కె.వి.రమణ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఈ రోడ్డు వేయాలని ప్రజాప్రతినిధులకు మున్సిపల్ కమిషనర్లకు చైర్ పర్సన్ లకు అనేక విజ్ఞప్తులు చేశామన్నారు. ఇది మినీ బైపాస్ రోడ్డు గా ఉంటుందని తెలిపారు. అటు బుట్టాయిగూడెం నుండి వచ్చేవారికి సుబ్బంపేట వెళ్లాలన్న , ప్రభుత్వం ఆసుపత్రికి వెళ్లాలన్న ఇది కీలకమైన రోడ్డుగా మారుతుందన్నారు. నాగదేవత గుడి వరకు సుమారు 400 మీటర్లు పైగా సిసి రోడ్డు వేశారు.కానీ 150 మీటర్లు రోడ్డు మిగిలిపోయింది. ఈ రోడ్డులో చాలా కారులు, బైకులు తిరుగుతున్నాయి.యుద్ధ ప్రతిపాదికగా ఈ రోడ్డును నిర్మాణం చేపట్టాలని కెవి రమణ డిమాండ్ చేశారు.దీనిపై మున్సిపల్ కమిషనర్ కె.వెంకటరమణ మాట్లాడుతూ ఈ రోజునే మొత్తం రోడ్డుని గతుకులు లేకుండా చేయిస్తామని తెలిపారు. ఈ నెలాఖరులోగా మట్టి రాళ్లతో కూడిన గ్రావెల్ రోడ్డును వేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు మంచిలి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కష్టాలలో ఉన్న కార్మికులను ఆదుకున్న ఎమ్మెల్యే కామినేని



**కైకలూరు,మేజర్న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరునియోజకవర్గ శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ కైకలూరు ట్రావెలర్స్ బంగ్లా వద్ద గత కొన్ని నెలలుగా జీతాలు లేక ఇబ్బంది పడుతున్న కైకలూరు పంచాయితీ పారిశుధ్య మరియు వివిధ రకాల కార్మికులకు 81 మందికి గాను ఒక్కొక్క కార్మికునికి రూ.10, వేలు రూపాయలు చొప్పున రూ.8లక్షల10వేలు కార్మికులకు అందజేశారు. తమపై అభిమానంతో వాళ్లకష్టాలు గుర్తించిఆర్థికంగా ఆధుకున్నందుకు పంచాయితీ కార్మికులు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, ఎన్డీఏకూటమినాయకులు, ప్రజాప్రతినిధులు, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యం

– వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బారాయుడు




**ఏలూరు,మేజర్న్యూస్ :** మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యం అని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బారాయుడు పిలుపునిచ్చారు. గురువారం సిపిఐ జిల్లా కార్యాలయంలో గల స్ఫూర్తి భవనం నందు రాష్ట్ర ఆఫీస్ బేరర్స్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శుల సమావేశం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అసుల రంగనాయకులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పోరుమామిళ్ల సుబ్బారాయుడు మాట్లాడుతూపురపాలక మంత్రి నారాయణకు కార్మికుల సమస్యలపై ,పరిపాలనపై అవగాహనే లేదన్నారు.రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల కొరత తీవ్రంగా ఉందని ప్రతి ఏటా మరణించిన,రిటైర్డ్ కార్మికుల స్థానంలో ఆయా కార్మిక కుటుంబ సభ్యులకు తిరిగి పనులు కల్పించే అనవాయితీ పూర్వం నుంచి గత జగన్ ప్రభుత్వం వరకు పోరాడి సాధించుకున్నామన్నారు. రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్. వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికుల హక్కులను హరించే విధానాలను దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాలలో అమలుకు సాహసంచేయలేదన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మల్లేశ్వరరావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట మాలాద్రి, భజంత్రీ శ్రీనివాస్, కల్లూరు జాన్, పి.మద్దిలేటి దొరసాని,రాష్ట్ర కోశాధికారి తాడికొండ వాసు,రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు మదన్‌మోహన్, నాజర్ సత్య నారాయ,శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి కళ్యాణ్ అప్పలరాజు, అన్నమయ్య జిల్లా కన్వీనర్ కోకన్వీనర్ ముబారక్, శ్రీనివాసులు, ఏఐటియుసి ఏలూరు జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాస డాంగే, ఏలూరు నగర కార్యదర్శి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైయన్ కళాశాలలో ఎంటర్ ప్రన్యూర్ డెవలప్మెంట్ వర్క్‌షాప్




**నర్సాపురం,మేజర్న్యూస్:** స్థానిక శ్రీవై.యన్.కళాశాలలో ఇన్నోవేషన్ ఎంటర్ ప్రన్యూర్ డెవలప్మెంట్ సెంటర్,ఐక్యూఎసి ఆధ్వర్యంలో 'ఎంటర్ ప్రన్యూర్ డెవలప్మెంట్ అండ్ కస్టమర్ పెర్సొన' అనేఅంశముపై ఒకరోజు వర్క్‌షాప్ ను నిర్వహించారు. ఈవర్క్‌షాప్‌కు హైదరాబాద్ అసన్చర్ సర్వీసెస్ లిమిటెడ్ అసోసియేట్ మేనేజర్,కే.సుబ్బారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. గురువారం జరిగిన ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూవిద్యార్థిని విద్యార్థులువిద్యార్థి దశలోనే వ్యాపార, వాణిజ్య సంస్థలను ఎలా స్థాపించాలి, అందుకు కావలసిన నైపుణ్యాలను పెంపొందించు కోవాలని, అదేవిధంగా కస్టమర్ పెర్సొనాని పెంపొందించు కోవాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు, వైస్ ప్రిన్సిపల్స్ డా.కే.ఎస్.వి.రంగారావు,బి.వెంకట రత్నం,ఐక్యూఎసి కోఆర్డినేటర్ ప్రొఫెసర్ గంధం శ్రీరామకృష్ణ, హెచ్ ఆర్ డి డైరెక్టర్ ప్రొఫెసర్ చినిమిల్లి శ్రీనివాస్, ఇన్నోవేషన్ ఎంటర్ ప్రన్యూర్ డెవలప్మెంట్ సెంటర్ కోఆర్డినేటర్ పుప్పాల వీరస్వామి, తెలుగు విభాగాధి పతి ఎస్. యకోబ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సూపర్ జిఎస్టీపై అవగాహన



**ఇరగవరం మేజర్న్యూస్ :** మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు మండల కమ్యూనిటీ హెల్త్ అధికారి ఖాన్ సాహెబ్ చెప్పారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ. శ్రీనివాస్ మాట్లాడుతూ సాధారణ మందులు గతంలో 14శాతం ఉండగా సూపర్ జిఎస్టీ వలన 7శాతం తగ్గిందన్నారు. ప్రతి మెడిసిన్ కొనుగోలులో గత జిఎస్టీ పన్నులపై 50శాతం తగ్గింపు లభించిందన్నారు.దీనివలన సంవత్సరాలనికి ప్రతి కుటుంబానికి 15వేలు రూపాయలు భారం తగ్గిందన్నారు.ప్రజలు ఏదైనా వస్తువు కొన్నప్పుడు గత ధరలను పరిశీలించి అప్పటికి ఇప్పటికి వ్యత్యాసన్నీ గుర్తించాలన్నారు.అనంతరంర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు శిలబోయిన శ్రీనివాస్, వేంద్ర నాగ రాజేశ్వరరావు, చవకుల సత్య నారాయణ, పైల్లరావు, జనసేన నాయకులు మంగిన నాగరాజు, బిజెపి నాయకులు ఎస్.శ్రీనివాస్, కూటమి నాయకులు ఆరోగ్య సిబ్బంది,ఆశాకార్యకర్తలు,అంగన్వాడీకార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రణాళికతో పని చేస్తే అభివృద్ధి సాధ్యం



**జంగారెడ్డిగూడెం,మేజర్న్యూస్:** గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా సభ్యులు పనిచేయాలని ఎంపీడీవో కేఆర్ఎస్ కృష్ణ ప్రసాద్ అన్నారు. జంగారెడ్డిగూడెం ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు డివిజన్ స్థాయిలో అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణా కార్యక్రమం రెండు రోజులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కృష్ణప్రసాద్ పలువిషయాలను వివరించారు. జంగారెడ్డి గూడెం జడ్పిటిసి పోల్నాటిబాబ్జి, జంగారెడ్డి గూడెం, కామవరపుకోట మండలాల ఎంపీటీసీలు, సర్పంచ్ లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# పిఎం ఆదర్శ గ్రామయోజన కార్యక్రమాలు పూర్తికి చర్యలు

– సిఎస్ వీడియో సమావేశంలో కలెక్టర్ వెట్రిసెల్వి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన పథకంలో ఎంపిక చేసిన గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేస్తామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌కు తెలియజేసారు.ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురు వారం ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన,సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ పథకాల పట్ల ప్రజల సంతృప్తి స్థాయి, పారిశుధ్యం,ఎస్.సి.,ఎస్టీ లపై దాడుల కేసులలో బాధితులకు పరిహారం. విభిన్న ప్రతిభావంతుల పెన్షన్ల పునః పరిశీలన, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఆసుపత్రులలో వైద్య సేవలు, తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపడు తున్న కార్యక్ర మాలను కలెక్టర్ వెట్రిసెల్వి సీఎస్ కి వివరించారు. ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన పథకంలో జిల్లాలో 81 గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని, ఆయా గ్రామాలలో నిర్దేశించిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ఎస్.సి., ఎస్టీ లపై దాడుల కేసులలో బాధితులకు నిబంధనల మేరకు పరిహారం అందేలా చూడాలన్నారు. డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, జిల్లాపరిషత్ సీఈఓ శ్రీహరి, డిఆర్డిఏ పీడీ ఆర్. విజయరాజు, డిఎంహెచ్ఓ పి .జె. అమృతం, ట్రాన్స్కో ఎస్ఈ సాల్మన్‌రాజు,సిపిఓవాసుదేవరావు, ప్రభుత్వులు పాల్గొన్నారు.

# క్రీడల ద్వారా శారీరక దృఢత్వం



**పెనుగొండ, మేజర్ న్యూస్:** భారత ప్రభుత్వం యువజన వ్యవహారములు ,క్రీడల మంత్రిత్వ శాఖ మేరా యువ భారత్ పశ్చిమగోదావరి జిల్లా వారి ఆధ్వర్యంలో పెనుమంట్ర బ్లాక్ పెనుగొండ గ్రామంలో గల ఎస్వికెపి, కెఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ అటానమస్ నందు బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ను నిర్వహించారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బేతిరెడ్డి బాపి రెడ్డి ఆధ్వర్యంలో కబడి, వాలీబాల్, షాట్ పుట్, రన్నింగ్ ను నిర్వహించారు. అనంతరం కళాశాల సెమినార్ హాల్ నందు విజేతలకు సర్టిఫికెట్స్, మెడల్స్, మెమొంటోస్ ను అందజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై వి వి అప్పారావు మాట్లాడుతూ చదువుతోపాటు ఫిట్నెస్ కూడా మనకి చాలా అవసరం అని ఫిట్నెస్ కేవలం స్పోర్ట్స్,శారీరక వ్యాయామం ద్వారా మాత్రమే వస్తుందని ఆయన తెలిపారు. మండల ఎంఈఓ 1 సుబాకర్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ బాల్య వయసులోనే ప్రతి ఒక్కరంగంలో రాణించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఎంఈఓ 2 రామకృష్ణ మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వం, ఆరోగ్యానికి చాలా మంచిదని ఆయన విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ ఆఫీసర్ జుత్తిగ అరుణ, సాయి, ఝాన్సీ ప్రసన్న, కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులకు పాల్గొన్నారు.

## ఎస్సార్ వైన్స్ షాప్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** నగరంలోని ఆర్ఆర్ పేటలోని ఎస్సార్ వైన్స్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన గురువారం మధ్యాహ్నం చోటుచేసుకుంది ఏలూరు రెండో పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నగరంలోని ఆర్ఆర్ పేట జివి మాల్ పక్క వీధిలో ఎస్సార్ వైన్స్ పేరుతో మద్యం దుకాణం నిర్వహి స్తున్నారు. దీనికి అనుసంధానంగా సిట్టింగ్ రూమ్ కూడా ఏర్పాటు చేయబడింది. ఈ సిటింగ్ రూమ్లో 35 నుండి 40 సంవత్సరాల మధ్య వయసు కలిగిన గుర్తు తెలియని వ్యక్తి ఉదయం 6 గంటలకే మద్యం దుకాణం వద్దకు వచ్చి మద్యం సేవించడం ప్రారంభించాడు కొద్దిసేపటికి అతను సిట్టింగ్ రూమ్లో మృతి చెంది ఉన్నాడు. వెంటనే స్థానికులు రెండో పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. రెండో పట్టణ ఎస్ఐ యు లక్ష్మీనారాయణ ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వాగులో కొట్టుకుపోతున్న మహిళను కాపాడిన పోలీసులు



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** వాగులో కొట్టుకు పోతున్న ఇరప అన్నమణి అనే మహిళను పోలీసులు రక్షించిన ఘటన మండలంలోని జైనవారి గూడెం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం జైనవారి గూడెం గ్రామానికి చెందిన ఇరప అన్నమణి ఉదయం వెలుతురు వారి గూడెంలోని తన అత్తవారింటికి వెళు తున్నట్లు చెప్పారు. గ్రామ సమీపంలో ఉన్న జల్లేరు కాలువ దాటుతుండగా ప్రమాదవశత్తు జారిపోయి కొట్టుకుపోయినట్లు తెలిపారు. అక్కడ చూసినవారు బుట్టాయిగూడెం పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ దుర్గా మహేశ్వర రావు సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ఇరపా అన్నామణి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కొంత దూరం కొట్టుకుపోయిన ఆమెకు చెట్టుకొమ్మ తగలడంతో వెంటనే దానిని పట్టుకొని సుమారు రెండు గంటల పాటు నీటిలోనే ఉన్నట్లు తెలియజేశారు. గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులకు చెట్టు కొమ్మ పట్టుకుని ఉన్న ఆమెను చూసి ఆమెను ప్రాణాలతో రక్షించినట్లు తెలిపారు.ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలు కారణంగా వరద ప్రవాహం ఎక్కువైనట్లు తెలియజేశారు.బుట్టాయిగూడెం పోలీస్ సిబ్బందిని పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు జీలుగుమిల్లి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు అభినందించారు.డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలకు ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే, వెంటనే పోలీసులకు (డయల్ 112 సమాచారం అందించాలనిసూచించారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రసాద్‌కు అభినందనలు





**ఏలూరు,మేజర్ న్యూస్ :** నవాబుపేటలో శ్రీనేల సైమన్ సెయింట్ జేవియర్ హై స్కూల్లో తెలుగు పండితులు, రచయిత,మాస్టర్‌ఆధ్వర్యంలో ఏపీటీయు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నేల ప్రవీణ్, అధ్యక్షులు దాసరి. థామస్, ట్రెజరర్ ఇంజమాల ఆశీర్వాదం, పెదవేగి మండలం యుటిఎఫ్ అధ్యక్షులు తేర ప్రభాకర్, బిటి ఏ అమరావతి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బి విద్యాసాగర్, డి. ఫిలిప్పు రాజకుమార్, అమృత్ నాగార్జున పాస్టర్ ఉపాధ్యాయినీలు కలసి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు తేర. ప్రసాద్ ని ఘనంగా సత్కరించారు. విద్యాబుద్ధులు నేర్పించిన గురువులు సైమన్ మాస్టర్ ఎంతో సంతోషించి నా శిష్యుడు ఉన్నత స్థాయికి ఎదగటం ఆన ందదాయకమని ఆశీర్వదించారు. అదేవిధంగా అమ్మలోద్భవి ఇంగ్లీష్ మీడి యం హై స్కూల్ కరస్పాండెంట్, విచారణ కర్తలు డాక్టర్. రెవరెండ్ ఫాదర్. ఇంజేపాల్‌గారు నా క్లాస్మేట్ ఆయన ఆఫీసులో ఘనంగా సత్కరించారు.

## గవాయ్ పై దాడిని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలి

– వైసీపీ దళిత యువ నేత చిరంజీవి



**యలమంచిలి, మేజర్ న్యూస్ :** దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్.గవాయ్‌పై మతోన్మాద భావజాలం కలిగిన లాయర్ దాడిని దేశ ప్రజాస్వామ్య వాదులంతా ముక్తకంఠంతో ఖండిం చాలని వైఎస్ఆర్సిపి దళిత యువనేత లంక చిరంజీవి ఓ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక పత్రిక ప్రకటనలు విడుదల చేశారు. లాయర్ కిషోర్ ని కఠినంగా శిక్షించి భవిష్యత్తులో ఇటువంటివి పునరావతం కాకుండా చూడాలని కోరారు. లేనియెడల వైఎస్ఆర్సిపీ య లమంచిలి మండలం కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి మహా ధర్నాను నిర్వహిస్తామన్నారు. మహానేత అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా అణగారిన వర్గాలపై దాడి చేయడం దుర్మార్గపు చర్య అని,ఇది బిజెపి ఆర్ఎస్ఎస్ ఆడుతున్న నాటకం అని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

## సుప్రీం ప్రధాన న్యాయమూర్తి పై దాడికి న్యాయవాదులు,దళిత సంఘాల నిరసన



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** ఇటీవల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి రామకృష్ణ గవాయ్ పై జరిగిన దాడి అత్యంత దారుణమని దళిత నాయకులు,సీనియర్ న్యాయవాదులు అన్నారు. గురువారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం నిరసన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు న్యాయవాది సనాతన ధర్మమును కాపాడాలి అని నినాదాలు చేస్తూ ప్రధాన న్యాయమూర్తి పై చెప్పు విసరడం అత్యంత దారుణమన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎప్పుడు ఇటువంటి ఘటనలు జరగలేదని, ప్రధాన న్యాయమూర్తి పై ఈ రకమైన ప్రవర్తన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది అన్నారు. నిందితుని కఠినంగా శిక్షించాలని న్యాయవాదులు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు, న్యాయవాదులు కౌరు పెద్దిరాజు, సోడదశి శ్రీధర్, దీపార్టీ జానకి రాజు,ఈదా జయ దాస్ , చిన్నం వెంకట్రావు,నెక్కంటి క్రాంత్ కుమార్, పూరిల్ల శ్రీనివాస్, కానూరి బుజ్జి, దొండపాటి స్వాములు, వంగలపూడి జకరయ్య, పడవల సత్యనారాయణ, కట్టా వేణుగోపాలకృష్ణ, మోకా శేఖర్ బాబు, పొగాకు పూర్ణ ,నల్లి ప్రసాద్, రాజేష్ మట్టా సుధీర్ మోహన్, జయ బాబు వినోద్,నేతల రమేష్, దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమించమని వేధిస్తున్న యువకుడి పై శక్తి టీం చొరవతో కేసు నమోదు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** శక్తి టీం బుధవారం ఉదయం 8:45 నిమిషాలకు పెట్రోలింగ్ తిరుగుచుండగా గవర్న మెంట్ గర్ల్స్ హైస్కూల్ సమీపంలో గొర్రెల సూరిబాబు అనే వ్యక్తి అతని కుమార్తెను ఒక యువకుడు ప్రేమించాలని వేధిస్తున్నాడని ఫిర్యాదు చేయడంతో అతనిపై కేసు నమోదు చేశారు. స్కూల్ లో ఆయన కుమార్తెను దించడానికి వచ్చి శక్తి టీం వారిని చూసి వాళ్ళ అమ్మాయి గర్ల్స్ హై స్కూల్, జూనియర్ కాలేజ్ నందు ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ చదువుతుందని, సాయి అను యువకుడు అతని కుమార్తెను ప్రేమించమని వెంటపడి వేధిస్తు న్నట్లు చెప్పాడు. అంతట శక్తి టీం ఇన్చార్జి సిఐ సుబ్బారావు,శక్తి టీం తక్షణమే స్పందించి సాయి అని వ్యక్తిని పట్టుకుని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఏలూరు నందు అప్పగించారు. ఏలూరు వన్ టౌన్ సిఐ ఎం సత్యనారాయణ స్పందించి సదరు యువకుడిపై కేసు నమోదు చేశారు.